• హిమాన్ష్‌ను ఆశీర్వదించిన కేసీఆర్

తన మనుమడు హిమాన్ష్‌ను బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆశీర్వదించారు. శుక్రవారం ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో హిమాన్ష్ పుట్టినరోజు వేడుకలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మనుమడిని శతమానంభవతి అంటూ కేసీఆర్ దంపతులు ఆశీర్వదించారు. అనంతరం గ్రీన్ ఇండియా చాలెంజ్ ఫౌండర్, మాజీ ఎంపీ సంతోష్‌కుమార్ పిలుపుమేరకు హిమాన్ష్ మొక్క నాటారు. నానమ్మ శోభ, మాతృమూర్తి, కేటీఆర్ సతీమణి శైలిమ, అమ్మమ్మ శశికళ, వినోదమ్మ, మాజీ ఎంపీ సంతోష్ కుమార్ సహా పలువురు కుటుంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- హైదరాబాద్, జూలై 12 (నమస్తే తెలంగాణ)

HDFC BANK

We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర సం.	లోన్/లఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	72997959	కె వెంకటగణేశు స్వామి	07-04-21	25000	0045-చందా నగర్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
2	74388120	పుల్లెల వీరాంజనేయులు	20-07-23	695000	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
3	73117716	బూసాని దివ్య	08-07-21	330000	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
4	75173029	నీరజాక్షులు సంగీతం	19-04-24	231000	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
5	74096193	కొప్పుల సాయి కృష్ణ	03-04-23	67000	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
6	74025793	మనగ్వాన సిద్ధార్థ్	28-02-23	14800	0218-దిల్‌సుఖ్‌నగర్-హైదరాబాద్	23-07-2024 3.30 PM
7	73620354	మహ్మద్ అబ్దుల్ అజీజ్	19-07-22	25000	0365-మెహదీపట్నం-హైదరాబాద్	23-07-2024 3.30 PM
8	75045878	శేఖరమహంతి సాయి చరణ్	26-02-24	70000	0545-హైటెక్ సిటీ-హైదరాబాద్	22-07-2024 3.30 PM
9	73910168	పొందుగుల సుజని	03-01-23	111000	0642-SR నగర్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
10	73010989	సమకుల రాజేంద్ర ప్రసాద్	19-04-21	70000	0696-పేట్‌బషీరాబాద్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
11	73246702	సమకుల రాజేంద్ర ప్రసాద్	24-09-21	69000	0696-పేట్‌బషీరాబాద్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
12	74179334	వరధరాజన్ శాంతికుమార్ స్నేహలత	09-05-23	611360	0700-బాలానగర్-హైదరాబాద్	23-07-2024 3.30 PM
13	73928607	తుడిమే హనుమయ్య	12-01-23	73500	0982-నిజామాబాద్	22-07-2024 3.30 PM
14	74709571	యాటా రాజేందర్ రెడ్డి	28-11-23	517000	1021-మియాపూర్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
15	73149969	నూతలపాటి నాగేశ్వరరావు	28-07-21	72000	1021-మియాపూర్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
16	73664940	ప్రేమానంద రౌత్	20-08-22	36000	1021-మియాపూర్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
17	73753339	దేశపతి పవన్ కుమార్	12-10-22	142000	1022-మల్కాజ్‌గిరి-హైదరాబాద్	23-07-2024 3.30 PM
18	73617640	షేక్ మున్వర్ బాషా	18-07-22	108000	1022-మల్కాజ్‌గిరి-హైదరాబాద్	23-07-2024 3.30 PM
19	74414664	నారు వేంకటేశ్వర నాయుడు	31-07-23	74000	1041-కుతుబుల్లాపూర్-హైదరాబాద్	24-07-2024 3.30 PM
20	74270089	మల్లికార్జున పగడాల	08-06-23	199900	1042-ఉప్పల్-హైదరాబాద్	23-07-2024 3.30 PM
21	73858805	చాపల రవి	08-12-22	62000	1042-ఉప్పల్-హైదరాబాద్	23-07-2024 3.30 PM
22	73959193	మల్లారపు చేతన్	27-01-23	45000	1042-ఉప్పల్-హైదరాబాద్	23-07-2024 3.30 PM
23	74186346	నవ్వుల రాజేశ్వరి	11-05-23	109000	1378-బోయినపల్లి-హైదరాబాద్	22-07-2024 3.30 PM
24	74493746	అజరా బేగం	30-08-23	46000	1554-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	25-07-2024 3.30 PM
25	73032809	మహమ్మద్ యూసుఫ్	07-05-21	33000	1554-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	25-07-2024 3.30 PM
26	73037044	మహమ్మద్ మొయిన్ ఉద్దీన్	11-05-21	40000	1625-సంతోష్ నగర్-హైదరాబాద్	23-07-2024 3.30 PM
27	74052403	ఉర్సు భాస్కర్	13-03-23	36000	1628-విద్యానగర్-హైదరాబాద్	24-07-2024 3.30 PM
28	74872524	వాసాల రాజేంధర్	31-01-24	470000	1630-జగిత్యాల	22-07-2024 3.30 PM
29	74216066	కలిసె ఏంజెల్	22-05-23	129000	1639-వివేకానంద నగర్-హైదరాబాద్	23-07-2024 3.30 PM
30	74213237	పవార్ చందర్	20-05-23	161600	1640-మేడ్చల్	23-07-2024 3.30 PM
31	74156485	పవార్ చందర్	29-04-23	71700	1640-మేడ్చల్	23-07-2024 3.30 PM
32	74061241	బలిగల ఉషా కిరణ్	16-03-23	81000	1990-హయత్‌నగర్-హైదరాబాద్	24-07-2024 3.30 PM
33	74824413	మహమ్మద్ గజన్ఫర్ అలీ	09-01-24	423000	1998-విజయ్ నగర్ కాలనీ-హైదరాబాద్	25-07-2024 3.30 PM
34	73776717	అన్నెం రామకృష్ణ రెడ్డి	27-10-22	1990000	2019-కొండాపూర్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
35	74831181	స్వర్ణలత యాదవ్ గంగాల	11-01-24	601200	2019-కొండాపూర్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
36	74854346	చవ్వల వెంకట సుబ్బయ్య	20-01-24	381000	2019-కొండాపూర్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
37	74126721	అభినవ్ చంద్ర	18-04-23	341000	2019-కొండాపూర్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
38	73461380	గంగాల ఫణీంద్ర యాదవ్	24-03-22	180000	2019-కొండాపూర్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
39	73711498	డి వంశీ కృష్ణ	15-09-22	138000	2019-కొండాపూర్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
40	74385435	డి వంశీ కృష్ణ	20-07-23	123000	2019-కొండాపూర్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
41	73714972	డి వంశీ కృష్ణ	17-09-22	120000	2019-కొండాపూర్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
42	74489714	రాహుల్ నాయక్ ధరావత్	29-08-23	297000	2023-కుషాయిగూడ-హైదరాబాద్	24-07-2024 3.30 PM
43	73329658	పత్రి అజయ్ కుమార్	30-11-21	150000	2023-కుషాయిగూడ-హైదరాబాద్	24-07-2024 3.30 PM
44	74470934	విస్లావత్ కృష్ణ	21-08-23	80000	2023-కుషాయిగూడ-హైదరాబాద్	24-07-2024 3.30 PM
45	74406504	వూటూరి రామస్వామి	27-07-23	187000	2084-రామగుండం	22-07-2024 3.30 PM
46	73320395	కట సాలిక	22-11-21	200000	2296-భద్రాచలం	22-07-2024 3.30 PM
47	74576980	దొండేటి ఇన్నారెడ్డి	03-10-23	132000	2398-సనత్ నగర్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
48	74647956	తోట సూర్య ప్రకాష్	01-11-23	55000	2604-యూసుఫ్‌గూడ-హైదరాబాద్	25-07-2024 3.30 PM
49	73637864	బుడగం పవన్ కుమార్	01-08-22	45000	2641-పాల్వంచ	23-07-2024 3.30 PM
50	73715834	ఇ రాజు	17-09-22	171000	3611-మణికొండ-హైదరాబాద్	23-07-2024 3.30 PM
51	73018238	సాయిరామ్ పతి	23-04-21	61000	3777-హైదర్‌నగర్-హైదరాబాద్	24-07-2024 3.30 PM
52	74476963	మేడికొండ లుకే	22-08-23	81500	3860-బంజారా హిల్స్ ఆర్డి నెం 14-హైదరాబాద్	24-07-2024 3.30 PM
53	73292355	ఆంజనేయులు గుండాల	28-10-21	130000	3947-జయభేరి ఎస్‌క్లేవ్-హైదరాబాద్	24-07-2024 3.30 PM
54	73719209	ఏచూరి శ్రీనివాసరావు	20-09-22	78000	3949-నిజాంపేట-హైదరాబాద్	24-07-2024 3.30 PM
55	74224943	అడవి వెంకట భరత్‌కుమార్	24-05-23	31500	3974-ఫిల్మ్ నగర్-హైదరాబాద్	26-07-2024 3.30 PM
56	74684471	ఏచూరి శ్రీనివాసరావు	16-11-23	403000	3995-KPHB కాలనీ కూకట్‌పల్లి-హైదరాబాద్	25-07-2024 3.30 PM
57	74751788	లంక సాయి కిరణ్	12-12-23	22400	4064-బొటానికల్ గార్డెన్ రోడ్-హైదరాబాద్	25-07-2024 3.30 PM
58	73749158	మహమ్మద్ సుల్తాన్	10-10-22	247000	4154-నాగోల్ రోడ్ LB నగర్-హైదరాబాద్	23-07-2024 3.30 PM
59	74169440	బత్తుల మల్లేష్	05-05-23	62000	4154-నాగోల్ రోడ్ LB నగర్-హైదరాబాద్	23-07-2024 3.30 PM
60	73747875	బుస్సా గోపి	10-10-22	44000	4262-రామంతపూర్-హైదరాబాద్	24-07-2024 3.30 PM
61	73549229	పుల్లయ్య గుడిమె	31-05-22	35000	4262-రామంతపూర్-హైదరాబాద్	24-07-2024 3.30 PM
62	73514391	ముసునూరి నీలిమా దేవి	07-05-22	110000	4277-మాదాపూర్ మెయిన్ రోడ్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
63	74069715	కథా వసంత్	20-03-23	95000	4277-మాదాపూర్ మెయిన్ రోడ్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
64	75011915	సయ్యద్ అహమ్మద్ దుఫెయిల్ మొహమ్మద్	13-02-24	33800	4277-మాదాపూర్ మెయిన్ రోడ్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
65	74799846	పల్లెల శ్రీకాంత్	01-01-24	65000	4298-చంపాపేట్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
66	74800139	పల్లెల శ్రీకాంత్	01-01-24	46000	4298-చంపాపేట్-హైదరాబాద్	22-07-2024 3.30 PM
67	73396128	అబ్దుల్ బషీర్ ఖాన్	27-01-22	390000	4299-సన్‌సిటీ-హైదరాబాద్	22-07-2024 3.30 PM
68	75177914	మహమ్మద్ ఇబ్రహీం ఖలీల్	20-04-24	324200	4299-సన్‌సిటీ-హైదరాబాద్	22-07-2024 3.30 PM
69	74483212	పీయూష్ కుమార్ సాహు	24-08-23	209000	4299-సన్‌సిటీ-హైదరాబాద్	22-07-2024 3.30 PM
70	74521268	చవాన్ వలీ బాయి	11-09-23	115000	4299-సన్‌సిటీ-హైదరాబాద్	22-07-2024 3.30 PM
71	73658777	భుక్య నరేష్	16-08-22	17000	4338-రామ కృష్ణ పురం-హైదరాబాద్	25-07-2024 3.30 PM
72	74047859	శామల అనిల్ కుమార్	10-03-23	320000	4341-చౌటుప్పల్-నల్గొండ	24-07-2024 3.30 PM
73	74461364	సీమ నబీన	17-08-23	215000	4341-చౌటుప్పల్-నల్గొండ	24-07-2024 3.30 PM
74	74483148	గడమల్ల రమేష్	25-08-23	114000	5391-గండిపేట-హైదరాబాద్	23-07-2024 3.30 PM
75	74367578	చెంగల రబీనా	14-07-23	52000	5633-బోడుప్పల్-హైదరాబాద్	25-07-2024 3.30 PM
76	75067400	గౌని భార్గవి	05-03-24	1310000	5951-బాలాపూర్-హైదరాబాద్	24-07-2024 3.30 PM
77	456853681	శ్రీనిజ శ్రీనివాసం	13-02-23	152000	7954-పంచవతి కాలనీ-మణికొండ-హైదరాబాద్	26-07-2024 3.30 PM
78	74707525	చిట్యాల వెంకట రత్నం	24-11-23	129500	9414-జర్నలిస్ట్ కాలనీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ - హైదరాబాద్	26-07-2024 3.30 PM
79	74628368	కలకుంటక్ల ప్రశాంత్	21-10-23	73000	9608-దిల్‌సుఖ్‌నగర్, PNT కాలనీ -హైదరాబాద్	25-07-2024 3.30 PM
80	74253523	మహమ్మద్ షకీల్	03-06-23	75000	9634-HT రోడ్-పేట్‌బషీరాబాద్-హైదరాబాద్	24-07-2024 3.30 PM

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారేట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్లు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారేట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోండం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చురునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్,
తేది: 13-07-2024

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్

కాంగ్రెస్ మ్యానిఫెస్టో పెద్ద బక్వాస్

- జాబ్ క్యాలెండర్‌పై సీఎం,డిప్యూటీ సీఎం, మంత్రుల తలోమాట
- బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ మండిపాటు

హైదరాబాద్, జూలై 12 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ అంటేనే నయవంచక పార్టీ అని, కాంగ్రెస్ మ్యానిఫెస్టో పెద్ద బోగస్, బక్వాస్ అని బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని అడిగితే సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి తలోమాట మాట్లాడుతున్నారని, నిరుద్యోగులతో చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు, విద్యార్థులపై సీఎం, మంత్రులు సహనం కోల్పోయి మాట్లాడుతున్నారని చెప్పారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలనే నిరుద్యోగులు అడుగుతున్నారని, సీఎం, మంత్రులు వారికి అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదని, వారికి సమాధానం చెప్పాల్సి వస్తుందని ముఖం చాటేస్తున్నారని దుయ్యబట్టారు. గ్రూప్ -1 విషయంలో 1:100 పిలుస్తామన్నది కాంగ్రెస్ నేతలేనని, గతంలో భట్టి విక్రమార్క స్వయంగా అసెంబ్లీలో డిమాండ్ చేశారని గుర్తుచేశారు. దీనిపై భట్టి ఇప్పుడెందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని, ఎన్నికల కోడ్ కారణంగా ఇవ్వలేకపోయామని మంత్రి పొన్నం అంటున్నారని, జాబ్ క్యాలెండర్‌కు అవసరమైన సిబ్బందిని టీజీపీఎస్సీకి ఇస్తున్నామని, నిధులు సమకూరుస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెబుతున్నారని ఇలా తలోరకంగా మాట్లాడుతున్నారని ఎద్దేవాచేశారు.

నిరూపిస్తే క్షమాపణ చెప్తారా?

'30 వేల ఉద్యోగాలు మీరు భర్తీ చేయలేదని నిరూపిస్తాం.. సీఎం, మంత్రులు క్షమాపణ చెబుతారా?' అంటూ ఎర్రోళ్ల సవాల్ విసిరారు. జాబ్ క్యాలెండర్ అని చెప్పిన ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చినట్టు నిరూపిస్తే ముక్కునేలకు రాస్తానని చెప్పారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో 41, 42 పేజీల్లో నోటిఫికేషన్ల తేదీలున్నాయని, వాటిలో దేనినీ అమలు చేయలేదన్నారు. నియామక పరీక్షలకు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని మ్యానిఫెస్టోలో చెప్పారని, కానీ డీఎస్సీ, గ్రూప్-1 ఫీజుల ద్వారానే ప్రభుత్వానికి రూ.42 కోట్ల ఆదాయం వచ్చిందని చెప్పారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగేందర్‌గౌడ్, పల్లె రవికుమార్, మన్నె గోవర్ధన్‌రెడ్డి, గోసుల శ్రీనివాస్ యాదవ్, రామ్మూర్తి యాదవ్ పాల్గొన్నారు.

ఎడ్లను అమ్మి లంచం కట్టిన ఆదివాసీలు!

- పాత ఇంటి దర్వాజలకు అడవి కలప వాడారంటూ
- 30 వేలు డిమాండ్ చేసిన అటవీ అధికారులు
- ఆసిఫాబాద్ జిల్లా లెండిగూడ ఆదివాసీల ఫిర్యాదు

కుమ్రం భీం ఆసిఫాబాద్, జూలై 12 (నమస్తే తెలంగాణ): పదేండ్ల క్రితం ఇంటికి ఏర్పాటు చేసిన దర్వాజలకు వాడిన కలపను అడవి నుంచి అక్రమంగా తీసుకువచ్చారని బెదిరించి రూ.30 వేలు వసూలు చేశారని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం లెండిగూడ ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేశారు. చేసేదేమీ లేక ఎడ్లను అమ్మి వారికి లంచం కట్టినట్టు పేర్కొన్నారు. ఇదే విషయమై శుక్రవారం అటవీ అధికారులపై డీఎఫ్‌వో కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. లెండిగూడకు చెందిన మడావి రాము, మరప సాగర్ పదేండ్లకు ముందే నిర్మించిన ఇండ్లల్లో ఉంటున్నారు. ఈ నెల 4న ఆ ప్రాంతంలో అటవీ శాఖ ఎఫ్ఎస్వో రాందాస్, ఎఫ్‌బీవో వనిత ఆదివాసీల ఇండ్లల్లో కలప ఉన్నదని అనుమానిస్తూ తనిఖీలు చేశారు. కలప దొరకకపోయేసరికి వారి ఇంటికి ఉన్న తలుపులు పాతవి కాదని, కొత్తగా ఏర్పాటు చేశారని, అందుకు వాడిన కలపను అడవిలో నుంచి అక్రమంగా తీసుకువచ్చారని, జరిమానా విధించి కేసులు పెడుతామని బెదిరించారు. రూ.30 వేలు ఇస్తే కేసులు లేకుండా వదిలేస్తామని చెప్పడంతో చేసేదేమీలేక తమకున్న ఎద్దులను అమ్మి అధికారులకు ముడుపులు ముట్టజెప్పినట్టు బాధిత ఆదివాసీలు వాపోయారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివాసీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు కనక యాదవ్‌రావ్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా అటవీ అధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఎఫ్ఎస్వో రాందాస్‌ను వివరణ కోరగా వారి ఇండ్లల్లో ఎలాంటి తనిఖీ చేయలేదని, ఎవరి వద్ద డబ్బులు తీసుకోలేదని తెలిపారు.

ఏపీ మాజీ సీఎం, ఇద్దరు ఐపీఎస్‌లపై కేసు

హైదరాబాద్, జూలై 12 (నమస్తే తెలంగాణ): ఏపీ మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి, ఐపీఎస్ పీవీ సునీల్‌కుమార్‌పై కేసు నమోదైంది. గత ప్రభుత్వ హయాంలో గుంటూరులో తనను కస్టడీకి తీసుకున్న సమయంలో హత్యాహత్నం చేశారని టీడీపీ ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు నగరంపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సెక్షన్ 120బీ, 166, 167, 197, 307, 326,465, 508(34) ప్రకారం పోలీసులు కేసు నమోదు చేశారు. 2021 మే 14న తనపై హత్యాయత్నం చేశారని, రబ్బర్ బెల్ట్, లాఠీలతో కొట్టారని రఘురామ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కేసులో జగన్‌ను ఏ3గా పేర్కొన్నారు. ఏ1గా సీఐడీ మాజీ డీజీ సునీల్‌కుమార్, ఏ2గా ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ సీతారామాంజనేయులు, ఏ4గా విజయపాల్, ఏ5గా డాక్టర్ ప్రభావతిని చేర్చారు మరికొందరి పేర్లను ఎఫ్ఐఆర్‌లో పొందుపర్చారు.

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం రావణకాష్ఠం

హైదరాబాద్, జూలై 12 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ నిరంకుశ, అప్రజాస్వామిక విధానాలతో రాష్ట్రం రావణకాష్ఠంలా మారిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశం శంషాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్-బీజేపీ ఒక్కటేనని చేసిన తప్పుడు ప్రచారం, గారడీ గ్యారంటీల వల్ల కాంగ్రెస్ గెలిచిందని ఎద్దేవా చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నిరుద్యోగం ఉన్నదంటున్న రాహుల్ గాంధీ, దమ్ముంటే ఉస్మానియా యూనివర్సిటీలో తిరగాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అతి తక్కువ కాలంలో నిరుద్యోగ యువత విశ్వాసం కోల్పోయిందని చెప్పారు. బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి 15 అంశాలతో కూడిన రాజకీయ తీర్మానాలను ప్రవేశపెట్టారు. ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హాజరయ్యారు. 8 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు, రాష్ట్ర స్థాయి నేతలు హాజరయ్యారు.

బుల్లెట్‌పై రాజాసింగ్

శుక్రవారం అసెంబ్లీ ఎల్పీ కార్యాలయంలో బీజేఎల్పీ సమావేశం జరిగింది. కొన్ని నెలలుగా అలకలో ఉన్న ఎమ్మెల్యే రాజాసింగ్ ఈ సమావేశానికి బుల్లెట్‌పై రావడం అందరిలోనూ ఆసక్తి కలిగించింది.

లోకో పైలట్లకు సౌకర్యాలు

హైదరాబాద్, జూలై 12 (నమస్తే తెలంగాణ) : దక్షిణ మధ్య రైల్వేలో లోకో పైలట్లకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్టు రైల్వే అధికారులు తెలిపారు. వారపని గంటలను పరిశీలిస్తున్నామని, దీనిపై ఇప్పటికే సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్ల అధికారులు నిర్ణయాలు తీసుకుంటున్నట్టు ప్రకటించారు. లోకో పైలట్లు విశ్రాంతి లేకుండా రైళ్లు నడుపుతున్నారని, దాని ప్రభావం రైళ్ల భద్రతపై పడుతుందనే సమస్యలతో చేస్తున్న ఆందోళనల నేపథ్యంలో రైల్వే ఉన్నతాధికారులు దిగి వచ్చి ఈ నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిసింది.

శుక్రవారం తెలంగాణభవన్‌లో మాట్లాడుతున్న మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్

బీఆర్ఎస్ రక్షకులు ప్రజలే

- వారి ఆశీర్వాదంతో అధికారంలోకొస్తం
- 'స్థానిక' ఎన్నికల్లో సత్తా చాటుతాం: శ్రీనివాస్ గౌడ్
- బీఆర్ఎస్ నుంచి దొంగలే బయటకు : మెతుకు ఆనంద్

హైదరాబాద్, జూలై 12 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్‌కు ప్రజలే రక్షకులని, వారి ఆశీర్వాదంతో తిరిగి అధికారంలోకి వస్తామని మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ ధీమా వ్యక్తంచేశారు. తాగ్యాల పునాదులపై బీఆర్ఎస్ ఏర్పాటైందని, ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొంటూ వస్తున్నదని చెప్పార